www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -37 శుక్రవారం 22 మే 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## ఎబోలా వైరస్ విజృంభణ

- ఇండియా-ఆఫ్రికా సమిట్ వాయిదా
- ఎయిర్‌పోర్ట్‌లో అడ్వయిజరీ జారీ




**న్యూఢిల్లీ, మే 21 (ప్రజావినికిడి)::** ఆఫ్రికాలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ముఖ్యంగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ పరిణామాల నడుమ దిల్లీ వేదికగా ఈ నెల 28-31 తేదీల మధ్య జరగాల్సిన 'ఇండియా- ఆఫ్రికా ఫోరమ్ సమిట్' వాయిదా పడింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ మిగతా2లో...

## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

- కనీస వేతనాలు అమలుకు నిర్ణయం
- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్



**హైదరాబాద్, మే 21 (ప్రజావినికిడి):** కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయారని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమి స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, మిగతా2లో...



## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

ఎండల తీవ్రతతో రికార్డు ఉష్ణోగ్రతలు

పిడుగురాళ్లలో 48.1 ముత్తారంలో 46.5 డిగ్రీలు నమోదు

**హైదరాబాద్/విజయవాడ, మే 21 (ప్రజావినికిడి)::** :ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. అంతకంతకూ ఎండ తీవ్రత పెరిగిపోయి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు బయటకు అడుగుపెట్టాలంటేనే బాబోయో ఎండ అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిపిస్తున్నాడా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు మిగతా2లో...

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

- రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా
- ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు
- 23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ



2లో

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం

- రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మాణం
- మారుమూల గిరిజన పల్లెలకు పట్టనున్న మహర్దశ
- రైల్వే ప్రాజెక్టులపై అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి చర్చ



**న్యూఢిల్లీ, మే 21 (ప్రజావినికిడి):** తెలంగాణలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం మిగతా2లో...

## రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

అధికారులతో గవర్నర్ మల్హోత్రా మంతనాలు



2లో

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

**కాళేశ్వరం,మే 21 (ప్రజావినికిడి):** సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక మిగతా2లో...

కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక

పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు



## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

- ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం

**చెన్నై, మే 21 (ప్రజావినికిడి):** తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన మిగతా2లో...




## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

- సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్
- రాజీవ్‌కు నివాళి అర్పించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, మే 21 (ప్రజావినికిడి):** దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. మిగతా2లో...



## బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

- 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిల నియామకం

**హైదరాబాద్, మే 21 (ప్రజావినికిడి)::** బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం కేసీఆర్ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. డిజిటల్ పక్రియలో బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు జరగనుంది. 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను బీఆర్‌ఎస్ అధినేత నియమించారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలకు తెలంగాణ భవన్‌లో ఐటీ నిపుణులతో డిజిటల్ శిక్షణ మిగతా2లో...

## హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

- గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనలు కోకొల్లలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**హైదరాబాద్, మే 21 (ప్రజావినికిడి):** తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా2లో...

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

(మొదటి పేజీ తరువాయి)

రోజురోజుకూ రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గురువారం రాష్ట్రంలో పలుచోట్ల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీలు నమోదు కాగా, కృష్ణా జిల్లా కంకిపాడులో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో 47.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు, పల్నాడు జిల్లా అచ్చంపేటలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణ లోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. భానుడి భగభగలతో జనం ఇంటి నుంచి కాలు బయట పెట్టడానికి భయపడుతున్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా ఎండలకు హడలిపోతున్నారు. గత వారం నుంచి ఉదయం మొదలు కొని సాయంత్రం వరకూ తీవ్రమైన ఉక్కపోతతో పాటు సెగలు కక్కే ఎండే కనిపిస్తూ ఉండటంతో సాధారణమైన పనులు చేసుకోవడానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ ఎండలకు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఏసీలు ఉన్న వారు ఏసీ చాటను, ఫ్యాన్లు ఉన్నవారు ఫ్యాన్ల మాటునే సేద తీరుతూ ఊపిరి పీల్చుకుంటున్నారు. సాయంత్రం ఆరు దాటితే గానీ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ఈ ఎండల నుంచి ఎప్పుడు ఉపశమనం పొందుతామా అని ఎదురుచూస్తున్నారు ప్రజలు.

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

**హైదరాబాద్, మే 21 (ప్రజావినికిడి)::** పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకాని తనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు.

ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసేవారు.

గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు.

కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు.

రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.

పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు.ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

(మొదటి పేజీ తరువాయి)

గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధానంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

ఈ సందర్భంగా తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ఎబోలా వైరస్ విజృంభణ

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేస్తామని తెలిపింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఆఫ్రికా సీడీసీ, సంబంధిత సంస్థలకు మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ పేర్కొంది. మరోవైపు.. ఎబోలా వైరస్ వ్యవహారంలో దిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్టు వైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎబోలా కారణంగా ఇప్పటివరకు 139 మంది మృతి చెందారు. దాదాపు 600 అనుమానిత కేసులను గుర్తించారు. కాంగోలో వైరస్ వ్యాప్తిని ఎదుర్కొనేందుకు తమకు మరింత సామగ్రి, సిబ్బంది అవసరమని అధికార వర్గాలు, సహాయక బృందాలు కోరాయి. మొదటి మరణం నమోదైన బునియా ప్రాంతానికి దాదాపు 20 టన్నుల సహాయ సామగ్రిని తరలించినప్పటికీ.. ఐసొలేషన్ గదుల కొరత కారణంగా వైద్యులు సాధారణ వార్డుల్లోనే ఎబోలా అనుమానిత రోగులకు చికిత్స అందిస్తున్నారు.

# రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

**ముంబయి, మే 21 (ప్రజావినికిడి):** :రూపాయి విలువను స్థిరీకరించడానికి, వడ్డీ రేట్ల పెంపుతో సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పరిశీలిస్తోందని సంబంధిత అధికారులను ఉద్దేశించి 'బ్లూమ్‌బెర్గ్' గురువారం ఒక నివేదికలో వెల్లడించింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో సహా ఆర్‌బీఐ ఉన్నతాధికారులు వరుస అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు ఈ నివేదిక పేర్కొంది. గడిచిన బుధవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి అంతర్గతంగా 96.95 వద్ద రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని డాలర్‌తో పోలిస్తే 96.86 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, ముడి చమురు ధరలు అధికంగా కొనసాగడంతో డాలర్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఈ పరిణామాల వల్లే రూపాయి విలువ చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోయి, కొత్త ముగింపు రికార్డును నమోదు చేసింది. అయితే, గురువారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి తన సర్వకాలిక కనిష్ట ముగింపు స్థాయి నుండి 41 పైసలు పుంజుకుని అమెరికా డాలర్‌తో పోలిస్తే 96.45కు చేరుకుంది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి 96.25 వద్ద బలంగా ప్రారంభమై, ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 96.45 వద్ద ట్రేడయ్యింది. బుధవారం నాటి ముగింపు ధర 96.86తో పోలిస్తే ఇది 41 పైసల రికవరీని సూచిస్తోంది.

# విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది.జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్ తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇక తమిళనాడు కేబినెట్‌లో గరిష్ఠంగా 35 మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా 23 ఎమ్మెల్యేలు మంత్రులుగా చేరడంతో మంత్రి వర్గం సంఖ్య 32కు చేరింది. దీంతో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కే ఛాన్స్ ఉంది.

# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వనున్నారు. సభ్యత్వ నమోదు కోసం డిజిటల్ యాప్‌ను రూపొందించారు. తెలంగాణ భవన్‌లో శిక్షణ తర్వాత.. పార్టీ జిల్లా కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నారు. పోలింగ్ బూత్‌కు ఇద్దరు చొప్పున వారం రోజుల పాటు శిక్షణ శిబిరాలు నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన తర్వాత.. సభ్యత్వ పునరుద్ధరణను కేసీఆర్ ప్రారంభించనున్నారు.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 22 మే 2026

కొందుర్గు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

# ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి

ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా



**కొందుర్గు,(ప్రజావినికిడి):** కొందుర్గు పోలీస్ స్టేషన్‌ను గురువారం ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానం,వివిధ కేసుల వివరాలు, వాటి పురోగతికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే స్పందించాలని, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, తరచూ గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టాలపై ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ముఖ్యంగా డ్రగ్స్, పోక్సో లాంటి కఠిన చట్టాల గురించి ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. అనంతరం స్టేషన్ ఆవరణను,పోలీస్ క్వార్టర్స్‌ను డీసీపీ శిరీష,ఏసీపీ లక్ష్మీనారాయణతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ డీసీపీ శిరీష,ఏసీపీ లక్ష్మీనారాయణ, రూరల్ సీఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కంపెనీ డబ్బులు కొట్టాడు..

# షేర్ మార్కెట్లో పెట్టాడు..

బోలెడు డిగ్రీలు సాధించి మోసాల వైపు హనుమాన్ల లక్ష్మణ్.. - పరిశ్రమ పరిశీలనలో తేలిన నిజం..

రూ.7 కోట్ల 90 లక్షల 27,915 మోసం.. - నిందితుడి వివరాలు వెల్లడించిన డిసిపి శిరీష..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** కంపెనీ నుంచి బయటకు పంపాల్సిన డబ్బులను తెలివిగా తన ఖాతాలో జమ చేసుకున్నాడు.కోట్ల రూపాయలు సంపాదించి షేర్ మార్కెట్ కు తరలించాడు. అక్కడ కూడా నష్టపోయాడు. చివరికి పోలీసుల చేతికి చిక్కి కటకటాల వెనక్కి వెళ్ళాడు..పలు డిగ్రీలు చేసి చదువుకున్న ఓ తెలివైన మూర్ఖుడు చేసిన ఈ పని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండల పరిధిలోని ఆర్.ఎం.కన్వర్టర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో వెలుగు చూసింది.షాద్ నగర్ డిసిపి శిరీష గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వెల్లడించారు. ఆమె అందించిన వివరాల ప్రకారం గత ఆరు నెలల కాలంగా పరిశ్రమలోని అకౌంట్ సెక్షన్ లో పనిచేసే హనుమాన్ వెండర్లకు పంపించాల్సిన డబ్బులు వారికి పంపకుండా వారి పేరుతోనే పంపుతున్నట్లుగా రికార్డులు నమోదు చేసి తన అకౌంట్ కి




తరలించుకుంటున్నాడు.అలా ఇప్పటికీ రూ.7.90 కోట్ల పై చిలుకు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇటీవల తమకు అందిన ఫిర్యాదు మేరకు డైరెక్టర్ రికార్డులను పరిశీలించగా ఏదో మోసం జరిగినట్లుగా అర్థమైంది. దీనితో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీసీపీ శిరీష, ఏసిపి లక్ష్మీనారాయణ నేతృత్వంలో రంగంలోకి దిగిన ఎస్ హెచ్ఓ సిఐ నరసయ్య పరిశీలించగా జరిగిన మోసం వెలుగులోకి వచ్చింది.ఈ క్రమంలో అతని అకౌంట్ నుంచి రూ.1 కోటి 47 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఇక అతని వద్ద నుంచి వ్యక్తిగతంగా రెండు లక్షల అరవై వేలు నగదు రూపంలో స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు రెండు స్మార్ట్ ఫోన్లు కూడా పోలీసుల స్వాధీనం అయ్యాయి. మిగతా డబ్బులు అతడు షేర్ మార్కెట్లో ఖర్చుపెట్టి నష్టపోయినట్లు నిందితుడు పోలీసులకు వివరించాడు. ఇలాంటి మోసాలు ఇతని కొత్త కాదు. పోలీసుల విచారణలో అతడు గతంలో జూబ్లీహిల్స్, చందానగర్లలో పనిచేసే చోట కూడా ఇలాంటి మోసానికి పాల్పడినట్లు డిసిపి శిరీష వివరించారు. అడ్డంగా దొరికిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు డిసిపి శిరీష తెలిపారు. మీడియా సమావేశంలో కూతురు సీఐ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాలిగూడ, లాల్ పహాడ్, వనంపల్లి గ్రామాలలో ఐమాక్స్ వెలుగుల ఏర్పాటు..

ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడెం మండలం గ్రామీణ ప్రాంతాలలో అంధకారాన్ని నిర్మూలించి వెలుగులు పంచే దిశగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేసిందని జిల్లేడు చౌదరిగుడా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి అన్నారు.మండల పరిధిలోని గాలి గూడా,లాల్ పహాడ్,వనంపల్లి గ్రామాలలో ఐమాక్స్ లైట్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి దిశగా వేగంగా ప్రయాణిస్తున్నాయని పేర్కొన్నారు. సర్పంచులు స్వప్న సత్యం,అరుణ యాదయ్య, చందు నాయక్,వెంకట్ రాములు, సత్యనారాయణ రెడ్డి,గోపాల్ రెడ్డి, ఆంజనేయులు,పాపయ్య,వెంకట నరసింహారెడ్డి,బాలరాజు,రజిత, గోబీరియా నాయక్,సలీం, శ్రీకాంత్,అశోక్,నర్సింలు,నవీన్,శివ మౌళి,జగన్మోహన్ రెడ్డి,శ్రీను, మల్లేష్,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒక సీఎం రాయిని పాతారు..

## ఒక సీఎం మొక్కలు నాటారు..

అంతకుమించి పాలమూరు ప్రాజెక్టుకు కాంగ్రెస్ చేసింది ఏమిటి..

కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా..

కెసిఆర్ వచ్చాకే ఐదు జలాశయాలు పూర్తి చేశారు..

ఒక్క లక్ష్మీదేవిపల్లి మాత్రమే పెండింగ్..

మమ్మల్ని విమర్శించడం కాదు.. దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి పూర్తి చేయండి..

కాంగ్రెస్ కు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సవాల్..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** దేశంలో 80 ఏళ్ల పాలన వ్యవస్థలో అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీ ఉంది.. తెలుగుదేశం పార్టీ కూడా ఇక్కడ అధికారం చలాయించింది.. కానీ ఏ ప్రభుత్వ హయాంలో కూడా పాలమూరు ప్రాజెక్టు ముందడుగు వేయలేదు.కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే ఆ ప్రాజెక్టుకు రూపాన్ని ఇచ్చారు.ఐదు జలాశయాలను పూర్తి చేశారు. విమర్శలు మాని మీకు దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి




చేయండి..అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి తెలంగాణ భవన్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ కరువు కోరల్లో చిక్కుకున్న పాలమూరు జిల్లాలో వర్షాలు లేక,వ్యవసాయం సక్రమంగా సాగక రైతులు రాష్ట్రాన్ని దాటి వలస కూలీలుగా వెళ్ళిపోతుంటే చూడలేక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.ఇందులో భాగంగా ఐదు లిఫ్టులను విజయవంతంగా పూర్తి చేశారని,ఒక లక్ష్మీదేవి పల్లి మాత్రమే మిగిలిపోయిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఉంటే అది కూడా పూర్తయ్యేదని అన్నారు.అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శిలాఫలకం వేస్తే,తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మొక్కలు నాటి వెళ్లారు తప్ప ప్రాజెక్టు ఘోష పట్టించుకోలేదని అన్నారు. బిజెపికి ముందు కేంద్రంలో , బీఆర్ఎస్ కు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని,మరి ఆ సమయంలో పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు తమ ప్రభుత్వ హయాంలో కూడా మంత్రిగా ఉన్నారని,అప్పటి పరిస్థితులు అన్నీ దగ్గరుండి చూసి కూడా ఇప్పుడు ఇలా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు.ఇప్పుడు జిల్లా మంత్రి,జిల్లా సీఎం కూడా ఉన్నందున పాలమూరు ప్రాజెక్టును తేలికగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని వివాదాలు, విమర్శించడానికి ఎత్తైన ప్రాంతంలో ఉండి అందరికీ ప్రయోజనకరంగా మారే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని హితువు పలికారు.

# ప్రభుత్వ పార్క్ కబ్జా స్థలాన్ని కాపాడండి..

అడ్డగుట్టలో కొంత భాగం పార్క్ స్థలంలో అక్రమ నిర్మాణం..

సిబ్బంది నిర్లక్ష్యం, సాగుతున్నా పనులు అధికారుల మౌనం..

స్థానికులు ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం

జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులపై స్థానికుల తీవ్ర ఆగ్రహం..

**సికింద్రాబాద్,(బోయిన్ పల్లి):** ప్రభుత్వ భూములు,పార్క్ స్థలాలు ప్రజల కోసం కేటాయిస్తే, వాటిని కాపాడాల్సిన అధికారులే కళ్లు మూసుకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అడ్డగుట్ట డివిజన్‌లో జరుగుతున్న ఘటన చూస్తే అర్థమవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 74/6లో ప్రభుత్వానికి చెందిన పార్క్ స్థలాన్ని కబ్జా చేసి భారీగా అక్రమ నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణ పనులు బహిరంగంగా సాగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం,పార్క్ కోసం కేటాయించిన స్థలంలో కొంతకాలంగా దశలవారీగా ఆక్రమణలు



ప్రారంభమయ్యాయని,ఇటీవల వాటిని మరింత విస్తరించి భారీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని పేర్కొంటున్నారు. నగరంలో చాలావరకు జిహెచ్ఎంసి అనుమతులు లేకుండానే కాంక్రీట్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఇప్పటివరకు ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదని మండిపడుతున్నారు.

### ఫిర్యాదులు చేస్తే ఫైళ్లలోనే పాతిపెడుతున్నారు

అక్రమ నిర్మాణంపై ఇప్పటికే జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయానికి పలుమార్లు ఫిర్యాదులు అందాయని స్థానికులు చెబుతున్నారు. ఫోటోలు, వీడియోలతో సహా పూర్తి ఆధారాలు ఇచ్చినా అధికారులు మాత్రం అసలు స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. సాధారణ ప్రజలు చిన్న షెడ్ వేసినా వెంటనే కూల్చివేతలు చేసే అధికారులు, ఇక్కడ ప్రభుత్వ పార్క్ స్థలం కొంత భాగం కబ్జా చేసి భారీ నిర్మాణం జరుగుతున్నా ఎందుకు మౌనంగా ఉన్నారు.? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఇక రెవెన్యూ శాఖ అధికారుల వ్యవహారంపై కూడా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు ఆక్రమణదారుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, ఈ వ్యవహారంలో లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా.? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

### ఏసీబీకి ఫిర్యాదు.. అయిన పనులు ఆగలేదు

సికింద్రాబాద్ జోన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వ్యవహారంపై ఏసీబీ అధికారులకు, ముఖ్యంగా జోనల్, డిప్యూటీ కమిషనర్లకు కూడా ఫిర్యాదు అందినట్లు సమాచారం. అయినప్పటికీ నిర్మాణ పనులు యథావిధిగా కొనసాగుతుండటంతో ప్రజల్లో మరింత




అనుమానాలు పెరుగుతున్నాయి. ఫిర్యాదులు వెళ్లినా చర్యలు లేకపోవడం వెనుక రాజకీయ,ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నాయా.? అనే చర్చ స్థానికంగా జరుగుతోంది.

### అధికారులను బెదిరిస్తునారా.?

ఇంకా సంచలన విషయం ఏమిటంటే,అక్రమ నిర్మాణం వద్దకు వెళ్లిన జిహెచ్ఎంసి అధికారులను సదరు నిర్మాణదారుడు బెదిరింపులకు గురి చేస్తున్నాడని మున్సిపల్ సిబ్బంది, స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనితో అధికారులు కూడా చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే భయపడే పరిస్థితి ఏర్పడితే సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### ప్రభుత్వ భూములు కాపాడలేకపోతే ప్రజలకు న్యాయం ఎలా.?


సికింద్రాబాద్ నియోజకవర్గంలో పార్క్ స్థలాలు ప్రజల ఆరోగ్యం, పిల్లల ఆటస్థలాల కోసం కేటాయిస్తే అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ వాటిని అక్రమ నిర్మాణాలకు వదిలేయడం దారుణమని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని, బాధ్యులైన పార్కు స్థలం కబ్జా దారునిపై, అధికారులపై కూడా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్తులు కబ్జాలకు గురవుతుంటే చూస్తూ ఊరుకునే అధికారుల వైఖరి ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ఇప్పటికైనా సికింద్రాబాద్ జోన్ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా.? లేక అక్రమార్కులకే అధికార వ్యవస్థ తలవంచుతుందా.? అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్రంగా వినిపిస్తున్నాయి.

# ఎం ఎం సి మున్సిపల్ కార్పొరేషన్‌లో అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన..

## ఏప్రిల్ జీతాలు ఇంకా ఇవ్వలేదు.. ఆకలితో అలమటిస్తున్న కార్మిక కుటుంబాలు..

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
అసలే తక్కువ జీతాలు సరిపోవట్లేదు అవి కూడా 1వ తేదీన ఇవ్వక ఉద్యోగులను వీధిన పడేస్తున్న అధికారులు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
నెల కిరాయిలు, పిల్లల ఫీజులు, అప్పుల ఒత్తిడితో కార్మికుల జీవితాలు చితికిపోతున్న వైనం
ఎం ఎం సి మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పటికే అతి తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికులకు ఇప్పటికీ ఏప్రిల్ నెల జీతాలు ఇప్పటికి అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నెలలు గడుస్తున్నా జీతాలపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం కార్మికుల్లో ఆందోళన, అయోమయాన్ని మరింత పెంచుతోంది.
పగలు రాత్రి తేడా లేకుండా నగర పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, కార్యాలయ సేవలు, ఫీల్డ్ పనులు నిర్వహిస్తూ మున్సిపల్ వ్యవస్థను నడిపిస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల అధికారుల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పని మాత్రం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే చేయించుకుంటూ జీతాలు మాత్రం సమయానికి ఇవ్వకపోవడం దారుణమని ఉద్యోగులు




మండిపడుతున్నారు. ఇప్పటికే పెరిగిన ధరలు, ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులతో అవుట్సోర్సింగ్ సిబ్బంది సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నెల జీతం కూడా అందకపోవడంతో అనేక కుటుంబాలు అప్పుల బారిన పడుతున్నాయి. కొంతమంది ఉద్యోగులు ఇల్లు కిరాయిలు కట్టలేక ఇల్లు యజమానుల ఒత్తిడిని ఎదుర్కొంటుండగామరికొందరు పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేక అవమానాలు పడుతున్నారు. చేతిలో రూపాయి లేక భోజనానికి కూడా ఇబ్బంది పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని చేయించుకోవడంలో అధికారులు ముందుంటారు. కానీ జీతాలు ఇవ్వడంలో మాత్రం బాధ్యత తీసుకోరు. నెల మొత్తం కష్టపడి పనిచేసినా జీతం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. బ్యాంక్ లోన్స్, చిట్టీలు, ఇంటి కిరాయిలు అన్నీ పెండింగ్‌లో ఉన్నాయి, అంటూ పలువురు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు వాపోతున్నారు. కార్మికుల చెమటతో నడుస్తున్న మున్సిపల్ వ్యవస్థలో వారిని ఇంతలా నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కోట్ల రూపాయల బడ్జెట్లు, భారీ ప్రాజెక్టులు, అధికారుల హంగామా మధ్య నిజంగా కష్టపడే కార్మికులకు మాత్రం కనీస వేతనం కూడా సమయానికి ఇవ్వలేని పరిస్థితి ఎందుకు వచ్చిందని మండిపడుతున్నారు.
జీతాల ఆలస్యానికి కారణాలేమిటో స్పష్టంగా చెప్పకుండా అధికారులు కాలయాపన చేయడం పట్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అవుట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలు తీవ్రరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.
ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ కమిషనర్లు, ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న ఏప్రిల్ నెల జీతాలను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. కష్టపడి పనిచేసే కార్మికుల కుటుంబాలు ఆకలితో అలమటించే పరిస్థితి రావడం ప్రభుత్వ యంత్రాంగానికి మచ్చగా మారుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# మోయా మోయా వ్యాధికి యశోద ఆసుపత్రిలో విజయవంతమైన చికిత్స



**శంషాబాద్,మే 21,(ప్రజావినికిడి):**
మోయా మోయా వ్యాధికి యశోద ఆసుపత్రిలో విజయవంతమైన చికిత్స అందించామని యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పురపాలక పరిధిలో గురువారం ఎలైట్ హోటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్య నిపుణులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ, ఇది తీవ్రమైన బ్రో వాస్కులర్ వ్యాధి అని దీనివల్ల మెదడు రక్త ప్రసరన తగ్గిపోవడంతో పునరావృత ట్రాన్సెంట్ విస్మిక్ ఎటాక్, చేతులు కాళ్లు బలహీనత, మాట తడబడటం ఫిట్స్ సృహ కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధి బారిన పడిన ఓ మహిళకు సమగ్ర న్యూరాలజీ పరీక్షలో ఆమెకు బై యటరల్ మోయా మొయా వ్యాధి ఉన్నట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. మెదడుకు రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళాల్లో తీవ్రమైన సంకోచం ఉన్నట్లు వైద్యులు గుర్తించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ జే ఆనంద్ సుధీర్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ ఆధ్వర్యంలో ప్రత్యేక న్యూరో అవాస్కులర్ వైద్య బృంద రోగికి అత్యధిక న్యూరో ఇమేజింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. చికిత్స ఆసుపత్రి పర్యవేక్షణ పరీక్షలు నిర్వహించి , అత్యాధునిక స రభ్రవాస్కులర్ బైపాస్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. సిటీ యాంజియోగ్రఫీలో బైపాస్ రక్తప్రసరణ సక్రమంగా పనిచేస్తున్నట్లు నిర్ధారణ అయింది అన్నారు. బైపాస్ ద్వారా మెదడుకు రక్త ప్రసరణ సక్రమంగా సాగిందని పునరావృత న్యూరాలజికల్ సమస్యలు నియంత్రలకు వచ్చాయి అన్నారు. రోగి స్పృహతో అవగాహనతో స్థిరంగా ఉన్నారని తెలిపారు.
బైయలుటరల్ మోయా మోయా వ్యాధి అనేది అరుదైనది కానీ తీవ్రమైన సరే బ్రో వాస్కులర్ వ్యాధి పునరావృత మెదడుకు రక్తంలో తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. అరుదైన బై యటరస్ మోయా మోయ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించడం అత్యాధునిక సెలబ్రెల్ యాంజియోగ్రఫీ న్యూరో వాస్కులర్ ఇమేజింగ్ ప్రాముఖ్యత మెదడుకు రక్త ప్రసన్న పురుద్ధరణ ద్వారా భవిష్యత్తు స్ట్రోక్ ప్రమాద నివారణ అత్యున్నత న్యూరో సర్జరీ న్యూరో వాస్కులర్ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. మోయా మోయ వ్యాధి వంటి అత్యంత అరుదైన క్లిష్టమైన మెదడు రక్తనాళాల సమస్యను కచ్చితంగా నిర్ధారించి అత్యాధునిక బైపాస్య సృష్టి ద్వారా విజయవంతంగా చికిత్స అందించడం ఆసుపత్రి డిపెండ్ల ప్రతిభ కు నిదర్శనమని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది, ప్రత్యేక న్యూరో సర్జరీ పర్యవేక్షణ, అధునాతన సెరెబ్రెల్ యాంజియోగ్రఫీ ఇంటర్నేషనల్ న్యూరో రేడియాలజీ సదుపాయాలు, ఐసియు మద్దతు, శాస్త్ర చికిత్స అనంతరం సమగ్ర పునరావాస సేవలు, ఈ విజయానికి కీలకంగా నిలిచారని వైద్యులు తెలిపారు. అత్యధిక సాంకేతికత, అనుభవిజ్ఞులైన న్యూరో సర్జన్, ఇంటర్వెన్షనల్ న్యూరో రేడియాయాలోజిస్టులు, క్రిటికల్ కేర్ నిపుణులు రోగి కేంద్రీక వైద్య విధానాలతో క్లిష్టమైన మెదడు రక్తనాళాల వ్యాధులను కూడా సమర్థవంతంగా చికిత్స చేయగల సామర్థ్యం తమకుందని యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మలక్పేట్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# షాద్ నగర్ లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ,
దేశ పరిస్థితి ప్రస్తుతం పూర్తిగా దిగజారిపోయిందని, బిజెపి పాలనలో ఆర్థిక పరిస్థితి అంధకారంలోకి నెట్టివేయబడి ద్రవ్యోల్బణం పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ముక్తభారత్ రావాలంటే రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ అదే మార్గంలో పయనిస్తూ భారతీయ జనతా పార్టీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తున్నారని, ప్రజల మద్దతు ఆయనకు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ నిస్వార్థ సేవతో దేశాన్ని నడిపించి దేశంలో ప్రజా పాలన ద్వారా సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.
సమ సమాజ నిర్మాణానికి పాటుపడుతూ కులమతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ముందుకు సాగారన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన నేపథ్యంలో చిన్న వయసులో ప్రధానమంత్రిగా పదవి చేపట్టి అంబేద్కర్ రాజ్యాంగానికి అనుగుణంగా పాలన కొనసాగించాలని అన్నారు. రాజ్యాంగానికి లోబడి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ఈ రోజున కంప్యూటర్ వ్యవస్థ ఎంతగా అభివృద్ధి చెందిందంటే ఒక సామాన్య నిరుపేద మహిళ కూడా కంప్యూటర్ ద్వారా విదేశీయులతో మాట్లాడే స్థాయికి సాంకేతికంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. జవహర్ రోజ్ గర్ యోజన ద్వారా నిరుద్యోగులకు అవకాశాలు కల్పించడం మాత్రమే కాకుండా పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా మహిళలకు రిజర్వేషన్లను అమలు చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. నాటి నుంచి నేటిదాకా దేశం నైతిక విలువలతో ముందుకు సాగుతుందంటే పండిత్ నెహ్రూ నుంచి రాజీవ్ గాంధీ వరకు కొనసాగిన పాలనే ఇందుకు కారణమని అన్నారు. వారిది స్వతంత్రం తెచ్చిన కుటుంబం అని, అలాగే దేశం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసిన కుటుంబమని కొనియాడారు. భర్త మరణం తర్వాత సోనియా గాంధీ ప్రధాని పదవి కూడా తీసుకోకుండా ఆర్థిక సంస్కరణలో అరితేరిన పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లాంటి వారికి అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితి బిజెపి పాలనలో అత్యంత దినంగా మారిందని, దేశ ఆర్థిక వ్యవస్థను దిగజారుస్తున్న బిజెపి విషయంలో రాహుల్ గాంధీ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారని గుర్తొచ్చారు. ప్రజలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు నలమూని శ్రీధర్, యువ నాయకుడు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డిలు రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ సీనియర్ నేతలు ఆగిర్యాల కృష్ణారెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ల రాజు నాయక్, మురళి మోహన్ అప్పి , పెంటయ్య, దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, జితేందర్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా, శ్రీను నాయక్, జాంగారి రవి, మధవులు యాదవ్, జమాల్ పూర్ చందూలాల్, ముభరక్ , జెపి జయప్రకాష్, డాకం మనీష్, సర్పంచులు శ్రీనివాస్, ఆర్ బాబు నాయక్ , రమేష్, సింగిల్ విండో చైర్మెన్ లు అశోక్, పద్మరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణాకర్, నేతలు సయ్యద్ ఖదీర్, లింగారెడ్డి గూడ అశోక్, నడి కూడ యాదగిరి యాదవ్, మధుర పూర్ శ్రీనివాస్, చేగురు శ్రీశైలం, సీతారాం, మంగ మధు, బుడ్డ నర్సింహులు, ఎలికట్ట శ్రీశైలము, మోహన్ నాయక్, వినయ్ గౌడ్, సుమన్ నాయక్, మార్గం రాజేష్ రోమియో రమేష్, మహబూబ్, శ్రీనాథ్, మహేందర్, విర్లపల్లి అన్వర్, ఆర్ల యాదయ్య, జుట్టు అనిల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శుక్రవారం నిర్వహించే ప్రజా పాలన జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి..

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న శుక్రవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ కిరణ్మయి గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలు, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించేందుకు వీలుగా సమగ్ర వివరాలతో నివేదికలను అందించాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా ప్రదర్శించేలా నివేదికలు ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, శాఖల వారీగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

# కేటీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మల్లయ్య

**హైదరాబాద్, మే 21 (ప్రజావినికిడి):**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నందినగర్ లో ఉన్న నివాసంలో కేటీఆర్‌ను కలిశారు. కోదాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, త్వరలో జరగనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై వీరి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిని మల్లయ్య యాదవ్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, అరాచకాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుంచి పార్టీ పటిష్ఠ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యేకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.

# అక్రమ మట్టి రవాణాపై కేశంపేట పోలీసుల దాడి

## పర్యావరణానికి హాని కలిగిస్తే చర్యలు తప్పవు, సీఐ నరహరి -టిప్పర్ స్వాధీనం.. ముగ్గురిపై చట్టపరమైన చర్యలు

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
నియోజకవర్గంలోని కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళిగూడ గ్రామ శివారులో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించి టిప్పర్ వాహనాన్ని పట్టుకున్నారు. టిప్పర్ వాహనం నెం.టీఎస్ 12 యుడీ 6072 మట్టితో అక్రమ రవాణా చేస్తూ ఉండగా స్వాధీనం చేసుకున్నారు.
వాహన డ్రైవర్ రాథ్లావత్ శ్రీను (27), తండ్రి రాములు, బోడగుట్ట తండా, పెద్దరేవల్లి గ్రామం, బాలానగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా నివాసి అని పోలీసులు తెలిపారు. విచారణలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు వెల్లడించినట్లు పేర్కొన్నారు. పట్టుబడిన టిప్పర్



వాహనం యజమాని పుట్టగళ్ల సత్తయ్య, దుబ్బచెర్ల గ్రామం, మహేశ్వరం మండలం నివాసి కాగా, వాహనాన్ని కొండని లక్ష్మణ్ (37), కల్వకోలు గ్రామం, మహేశ్వరం మండలం నివాసి లీజుకు తీసుకొని అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై టిప్పర్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు కేశంపేట ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. నరహరి వెల్లడించారు. అక్రమ మట్టి, ఇసుక రవాణాపై కఠిన నిఘా కొనసాగుతుందని, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఖనిజాలను తరలించే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# ఎన్టీఆర్ ఘాట్ ఫుట్‌పాత్‌లపై కబ్జా..

**వ్యాపారుల అడ్డాగా మారిన, సెక్రటేరియట్, హుస్సేన్ సాగర్ పరిసరాలు..**

**ట్రాఫిక్ పోలీసుల, హెచ్ఎండిఏ అధికారుల నిర్లక్ష్యం..**

**ప్రజలకు నరకం..**

**కొన్ని సంవత్సరాలుగా పాతుకుపోయిన ఫుట్ పాత్ వ్యాపారులు..**

**హెచ్ఎండిఏ ట్రాఫిక్ పోలీసుల పూర్తి బాధ్యతారాహిత్యం..**

**హుస్సేన్ సాగర్ పరిసరాల అభివృద్ధి కోసం కోట్లు ఖర్చు గాలికేనా..**

**ఫుట్ పాత్ వ్యాపారులతో రహదారులు చెత్తమయం..**

**ట్రాఫిక్ పోలీసులు డ్యూటీ చేయడం మానేశారా.? ఉన్నత అధికారులు పర్యవేక్షణ పక్కన పెట్టారా.?**

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
హుస్సేన్ సాగర్ ఎన్టీఆర్ గాట్ పరిసర ప్రాంతాలు, ముఖ్యంగా ఎన్టీఆర్ ఘాట్, లుంబిని పార్క్ సమీపం,ప్రతి రోజు సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు పూర్తిగా ఫుట్ పాత్ వ్యాపారులతో రహదారులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ఫుట్‌పాత్‌లను పూర్తిస్థాయిలో ఆక్రమించి వ్యాపారులు యథేచ్ఛగా దుకాణాలు ఏర్పాటు చేయడంతో రోడ్లు కిక్కిరిసి ట్రాఫిక్ జామ్‌లకు కేంద్రంగా మారాయి. కుటుంబాలతో విహారానికి వచ్చే ప్రజలు నడవడానికి కూడా స్థలం లేక రోడ్లపై నడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు అందంగా కనిపించిన హుస్సేన్ సాగర్ పరిసరాలు ఇప్పుడు చెత్త, ట్రాఫిక్, హోరాహోరీ వ్యాపారాల మధ్య నలిగిపోతున్నాయి







### ఫుట్‌పాత్‌లు ప్రజల కోసమా , వ్యాపారుల కోసమా.?

హైదరాబాద్ లో ఫుట్ పాత్ లు వ్యాపారుల కోసమా.? పాదాచారుల కోసమా.? అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. ప్రతి రోజు సాయంత్రం దాదాపు 5 గంటల తర్వాత నుంచి రాత్రి 1 గంట వరకు రోడ్డు పక్కనే ఐస్ క్రీమ్ బండ్లు, టిఫిన్ సెంటర్లు, చాట్ స్టాల్స్,టీ దుకాణాలు వరుసగా నిలబెడుతున్నారుఫుట్‌పాత్ మొత్తం వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోవడంతో ప్రజలు రోడ్డు మీదే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వీకెండ్లలో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పుతోంది. అయిన అక్కడ ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు కనిపించరని, అసలు ఇక్కడ ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారా.? అన్న సందేహం కలుగుతుంది, మరి ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తే ఫుట్ పాత్ లపై వందల సంఖ్యలో వ్యాపారులు ఎలా కబ్జా చేశారని ప్రజలు మండిపడుతున్నారు.

### అధికారులు డ్యూటీ చేస్తున్నారా,లేక చూస్తూ ఊరుకుంటున్నారా.?

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల వ్యవహారంపై స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. రోజూ అదే ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు ఉధృతంగా ఉన్నా పోలీసులు మాత్రం కనిపించరని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఫుట్ పాత్ లా కబ్జాతో వందలాది వాహనాలు రోడ్డుపై నిలిచిపోయినా, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు చాలా పెరిగినా ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా హెచ్ఎండిఏ పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతాన్ని హెచ్ఎండిఏ అధికారులు లేక సిబ్బంది ఫుట్ పాత్ వ్యాపారల వద్ద లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.




### ట్రాఫిక్ పోలీసులు డ్యూటీ చేస్తున్నారా.?

సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వచ్చే సెక్రటేరియట్, హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాల వద్ద నిజంగా ట్రాఫిక్ పోలీసులు డ్యూటీ చేస్తున్నారా.? లేక కేవలం పేరుకే పోస్టింగులా.? అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లోనే పరిస్థితి ఇంత అద్వాన్నంగా ఉంటే ఇక నగరంలో పరిస్థితి ఎంత అద్వాన్నంగా ఉంటుందో నగర కమిషనర్ కు డిజిపికే తెలియాలని ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్డు మధ్యలో బండ్లు నిలబెట్టి వ్యాపారం జరుగుతున్నా పోలీసులు అసలు పట్టించుకోవడం లేదని దాని వెనక వాళ్ళతో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ప్రతి నెల మామూళ్లు అందుతున్నాయా.?

హెచ్ఎండిఏ అధికారులపై, ట్రాఫిక్ పోలీసుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇంత భారీ స్థాయిలో ఆక్రమణలు జరుగుతున్నా చర్యలు లేకపోవడంతో "ప్రతి నెల వాటాలు అందుతున్నాయా.?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరి వాటిని పూర్తిస్థాయిలో చేదించవలసిన స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి) పోలీసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తవిస్తోంది.కోట్ల రూపాయల ప్రజా ధనంతో అభివృద్ధి చేసిన ప్రాంతాలను ఇలా నిర్లక్ష్యానికి వదిలేయడంపై ప్రజలు మండిపడుతున్నారు.

### చెత్తకుప్పలుగా మారుతున్న హుస్సేన్ సాగర్ ప్రాంతాలు..

హుస్సేన్ సాగర్ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు ప్రస్తుతం చెత్తతో నిండిపోతున్నాయివ్యాపారులు వాడిన ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ఆహార వ్యర్థాలు రోడ్ల పక్కనే పడేస్తుండడంతో ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. రాత్రి వేళల్లో మద్యం సేవించి హంగామా చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోందని ప్రజలు చెబుతున్నారు.
ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన ప్రాంతాన్ని కొంతమంది ఆక్రమణదారులు, నిర్లక్ష్య అధికారులు కలిసి చెత్తకుప్పగా మార్చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### డిజిపి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తులు..

సెక్రటేరియట్, హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలలోఫుట్‌పాత్ ఆక్రమణలను పూర్తిగా తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రించాలని, అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 1 వరకు ట్రాఫిక్ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి హుస్సేన్ సాగర్ ప్రాంతాన్ని మళ్లీ శుభ్రంగా, సురక్షితంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా పోలీసు, హెచ్ఎండిఏ ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు నియోజకవర్గాల సమస్యలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న: ఎమ్మెల్యేలు





**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
గురువారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు నియోజకవర్గాల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరై నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు అంశాలపై ప్రస్తావించారు.
ఈ సందర్భంగా ప్రధానంగా బైరామల్ గూడా చెరువు అభివృద్ధికి పూర్తి స్థాయి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. చెరువు అభివృద్ధి పనులకు సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయం ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ.2 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన నిధులను వెంటనే విడుదల చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.
హస్తినాపురం జంక్షన్ నుంచి సాగర్ కాంప్లెక్స్ వరకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే ఆనంద్ నగర్ చౌరస్తా వద్ద కూడా ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాలని సూచించారు.
ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న వీధి కుక్కల సమస్యపై కూడా ప్రత్యేకంగా స్పందిస్తూ, ఇటీవల కుక్కల దాడిలో ఓ బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనను ప్రస్తావించారు. స్టెరిలైజేషన్ కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు.
బి.ఎన్.రెడ్డి నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని సూచించారు. అలాగే టీకేఆర్



కాలేజ్ సమీపంలో ప్రతిపాదిత ఫ్లైఓవర్ ప్రస్తుతం అవసరం లేదని, ఆ ప్రతిపాదనను పునఃసమీక్షించాలని కోరారు.
బీ.డి.రెడ్డి గార్డెన్ సమీపంలో భూ వివాదాల కారణంగా నిలిచిపోయిన స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులను వెంటనే పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
హస్తినాపురం డివిజన్‌లోని ద్వారకా తిరుమల నగర్ ప్రాంతంలో ఒక మీటర్ పైప్‌లైన్ విస్తరణ చేపట్టి తాగునీటి సరఫరాను బలోపేతం చేయాలని కోరారు.
అలాగే మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డు సమీపంలోని పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణ కోసం అటవీ శాఖ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువుల వద్ద ఎస్‌టీపీ ప్లాంట్లు ఏర్పాటు చేసి చెరువుల సుందరీకరణ పనులు చేపట్టాలని కూడా ఎమ్మెల్యే కోరారు.
ఈ సమస్యలపై సంబంధిత శాఖలు ప్రాధాన్యత ఆధారంగా స్పందించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# గ్రంథాలయంలో శ్రీ సరస్వతీ విగ్రహాన్నీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
గ్రంథాలయాలు దేశాన్ని అభ్యున్నతి వైపు నడిపించే విజ్ఞాన భాండాగారాలు అని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని గ్రేడ్ వన్ శాఖా గ్రంథాలయంలో శ్రీ సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.గ్రంథాలయ ఆవరణలో ఆర్యవైశ్య నాయకులు సీనియర్ పాత్రికేయులు సారపు రమేష్ అనంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రంథాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,
ఆనాడు స్వతంత్ర పోరాటంలో ప్రజలను చైతన్యవంతులను చేయడం మొదలుకొని నేటిదాకా ఎందరో యువకులకు విజ్ఞానాన్ని అందించి తద్వారా వారు ఉన్నత స్థానాల్లో కొలువుతీరేలా చేసిన చరిత్ర గ్రంథాలయాలకు ఉందని ఆయన అన్నారు.ప్రజలకు విజ్ఞానాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి గ్రంథాలయాలు దశాబ్దాల కాలంగా ప్రజలకు విలువైన సేవలను అందిస్తున్నాయని కొనియాడారు. అదేవిధంగా షాద్ నగర్ గ్రంథాలయం కూడా పోటీ పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు మొదలుకొని అందరికీ అన్ని రకాల విజ్ఞాన పుస్తకాలను అందజేస్తుందని ప్రశంసించారు. ప్రస్తుతం గ్రంథాలయ చైర్మన్ గా ఉన్న మదన్మోహన్ రెడ్డి ఈ గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి వైపు ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. చదువుకునే విద్యార్థులకు, ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువకులకు గ్రంథాలయాల అవసరం ఎంతగానో ఉంటుందని,వారి అవసరానికి తగ్గట్టుగా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కోరారు. గ్రంథాలయాలకు మొదటి నుంచి దాతల సహకారం కూడా ఎంతో ఉందని,షాద్ నగర్ గ్రంథాలయానికి కూడా ఎంతోమంది దాతలు పుస్తకాలను అందించారని గుర్తు చేశారు.ఈ గ్రంథాలయానికి సంబంధించి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో పాలకవర్గం సమాలోచనలు చేసి తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా తన సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**పదవులు తీసుకుని పళ్ళు ఇకలించవద్దు**

నాయకులు ఈ రంగంలోనైనా ఉత్సాహంగా పదవులు తీసుకోవడం మాత్రమే కాదు, ఆ పదవుల్లో తమదైన ముద్ర వేసేలా పని చేయాలని అప్పుడే ప్రజల్లో తమ గుర్తింపు చిరస్థాయిగా నిలిచిపోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకులకు తరదైన శైలిలో చురకలు అంటించారు. పదవులు తీసుకోవడానికి పోటీ పడుతూ ఉంటారని పదవులు తీసుకున్నాక పళ్ళు ఇకల పెడతారని వ్యంగ్య అస్త్రాలు సంధించారు.పదవులు తీసుకుని వాటికి న్యాయం చేసినప్పుడే మంచి ఫలితము రాబట్టవచ్చని సూచించారు.పదవులు తీసుకుని ఉత్సవ విగ్రహాల మాదిరి ఉండకూడదని ఎమ్మెల్యే శంకర్ కొందరు నాయకులకు సూచించారు.లైబ్రరీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషిగా సహకరించాలని పిలుపునిచ్చారు.స్థానిక నాయకుడు రఘునాథ్ యాదవ్ కూడా గ్రంథాలయానికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా వెల్జెర్ల గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు సర్పంచ్ బాబు నాయక్ ఉత్సాహంగా ఉన్నారని గ్రంథాలయాన్ని అక్కడ ఏర్పాటు చేసేందుకు పూర్తి సహకారం అందించాలని సభలో గ్రంథాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి ద్వారా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు సీనియర్ పాత్రికేయులు సారాపు రమేష్ అనంత లక్ష్మి దంపతులను ఎమ్మెల్యే శంకర్ తదితర అభివృద్ధి సన్మానించింది.

**రాజీవ్ గాంధీకి నివాళి**

షాద్ నగర్ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి నివాళిని ఘనంగా జరిపింది. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రాజీవ్ గాంధీ అమర్ రహే నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి క్యూసెట్ శ్రీనివాస్ నక్క బాలరాజు వీరేష్ కుమార్ జూపల్లి చంద్రశేఖర్ సింగపాక అనిల్ అల్వాల దర్శన్ గౌడ్ నీళ్ల రవీందర్ గౌడ్ కత్తి చంద్రశేఖర్ అప్ప, డైరెక్టర్లు ఆర్ శ్రీకాంత్, ఫయాజ్ కాట్న రాజేష్ తూము కృష్ణారెడ్డి చీపురి శివరాములు యాదవ్ ఆలంపల్లి రాజు గౌడ్ అక్రమ్ రవి నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బాస్వం,వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ సీనియర్ నేతలు ఆగిర్యాల కృష్ణారెడ్డి,గంగన్న గూడ దామోదర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ల రాజు నాయక్,మురళి మోహన్ అప్పి,పెంటయ్య, దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్,ఇబ్రహీం, జితేందర్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా,శ్రీను నాయక్,జాంగారి రవి,మధవులు యాదవ్,జమాల్ పూర్ చందూలాల్, ముభరక్ ,జెపి జయప్రకాష్,డాకం మనీష్,సర్పంచులు శ్రీనివాస్, ఆర్ బాబు నాయక్ , రమేష్,సింగిల్ విండో చైర్మెన్ లు అశోక్,పద్మారావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణాకర్, నేతలు సయ్యద్ ఖదీర్,లింగారెడ్డి గూడ అశోక్,నడి కూడ యాదగిరి యాదవ్, మధుర పూర్ శ్రీనివాస్, చేగురు శ్రీశైలం, సీతారాం,మంగ మధు,బుడ్డ నర్సింహులు, ఎలికట్ట శ్రీశైలము,మోహన్ నాయక్,వినయ్ గౌడ్,సుమన్ నాయక్,మార్గం రాజేష్ రోమియో రమేష్,మహబూబ్,శ్రీనాథ్, మహేందర్, అన్వర్,ఆర్ల యాదయ్య,జుట్టు అనిల్,కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

---

# పుట్టకతో లేని కులం కోసం ప్రాకులాటలొద్దు

**కృతయుగంలో లేని కులం త్రేతాయుగంలో సృష్టించారు -హిందువుల మధ్య పోటీ విభజనలకు ఆద్యమవుతుంది**

**గుంజల్ పహాడ్ గ్రామంలో రెండు ఆలయాలు వద్దు -టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**









**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ప్రతి మనిషి పుట్టుకతో కులం అనేది వెంటబెట్టుకురాడనే విషయాన్ని ప్రజలంతా గ్రహించి తన,పర అనే బేధం లేకుండా కలిసిమెలిసి జీవించినప్పుడే సమాజం,దేశం బాగుపడుతుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సూచించారు. గురువారం జిల్లెడ్ చౌదరి గూడెం మండలంలోని గుంజల్ పహాడ్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. గుంజల్ పహాడ్ గ్రామంలో తలపించేలా కార్యక్రమాలు సాగుతున్నాయని, ఇందులో భాగంగానే గ్రామంలో రెండవ శివాలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయనే విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో కలిసి జరిగిన విషయాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతదేశం అనేది విభిన్న జాతులు, ఉపజాతులు, మతాల కలయిక అని అన్నారు. సనాతన ధర్మం ప్రకారం కులం అనేది కృతయుగంలో లేదని త్రేతాయుగం ప్రారంభమున తరువాత రాజరికంలో కులాల ప్రస్తావన మొదలైన విషయాన్ని అందరూ గ్రహించాలని సూచించారు. ప్రపంచంలో నేపాల్ ఒకటే హిందూ దేశంగా ఉందని భారతదేశంలో కూడా అన్ని జాతులు, మతాలు కలిసి ఉన్నాయన్నారు. సనాతన ధర్మం ప్రకారం ప్రతిమనిషి పరమత సహనం కలిగి ఉండి ఇతర మతాలవారని గౌరవిస్తూ ఒకరికి ఒకరు సమానంగా ఉండాలన్నారు. కులాల పేరు చెప్పి వేరుచేసి ఓట్లు వేసుకుని వ్యవస్థ రాజకీయాల్లో వచ్చిందన్నారు. ప్రజలంతా దీనినీ గమనించాలని కోరారు. 2001సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాను రాష్ట్ర దళిత విభాగం అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అంటరానితనం నిర్మూలనకు గ్రామాల్లో కొనసాగుతున్న రెండు గ్లాసుల పద్ధతిని రూపుమాపేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని మేడ్చల్ జిల్లా పెద్దారెడ్డి పేట గ్రామంలో దళితులను తీసుకు వెళ్లి తుల్జా భవాని ఆలయంలో ఆలయ ప్రవేశ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పొన్నయ్య కమీషన్ సూచన మేరకు గ్రామంలో ప్రతినెల 30 వ తేదీని మానవ హక్కుల దినంగా కార్యక్రమాలు నిర్వహించామని గుర్తుచేశారు. గుంజల్ పహాడ్ గ్రామంలో ఇప్పటికే శివాలయం ఏర్పాటు జరిగిపోయిందని దానిని కాదని మరో ఆలయాన్ని నిర్మించడం ద్వారా నష్టం జరిగేది హిందువులకేననే విషయాన్ని గ్రహించాలన్నారు. గ్రామంలో రెండు ఆలయాలు ఉంటే హిందువులు రెండుగా విభజన చెందుతారనే ఆయన అభిప్రాయపడ్డారు. దేవుడిని అడ్డుపెట్టుకుని హిందువుల మధ్య అంతరాలు, విభేదాలు కల్పించుకోవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గతంలోనే గ్రామ పెద్దలకు రెండు ఆలయాల నిర్మాణం వద్దని సూచించానని, అయినా అదనంగా శివాలయం ఏర్పాటు చేసి శివ లింగాన్ని గదిలో పెట్టి ఎదురుగా ఉండాల్సిన భసవన్నను అడ్డంగా పెట్టడం ఏంటని ప్రశ్నించారు. అహంకారం మనిషిని నాశనం చేస్తుందని ప్రజలంతా కలిసిమెలిసి ఉండే ప్రయత్నం చేయాలన్నారు. అన్నదమ్ముల్లవలె గ్రామంలో అందరూ కలిసి ఉండి ఆధ్యాత్మిక పరిణతి చెందాలన్నారు.





# రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా ఫ్యూచర్ సిటీ కదిలేనా ?



**మే 21 (ప్రజావినికిడి):** రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుదున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లాగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందిం చాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచారణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

---

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

### విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత



**న్యూఢిల్లీ,మే 21 (ప్రజావినికిడి):** ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷-టటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷-డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపుర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

## భద్రతా మండలిలో మరోమారు పాక్ దుర్నీతి

### గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

### నరమేథం చేసే పాక్‌కు మాట్లాడే హక్కులేదని విమర్శలు

**న్యూఢిల్లీ,మే 21(ప్రజావినికిడి):**




అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్‌పై నిందలు మోపేందుకు పాక్ ప్రయత్నించింది. అయితే, భారత్ వీటిని గట్టిగా తిప్పికొట్టింది. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సాయుధ ఘర్షణల్లో పౌరులకు రక్షణ కల్పించే అంశంపై ఐరాసలో బహిరంగ చర్చ జరిగింది. ఈ సందర్భం గా పాక్ ప్రతినిధి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా తిప్పికొట్టారు. నరమేధ చర్యలకు పాల్పడే దేశం.. భారత అంతర్గత విషయాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్ పై పాక్ జరిపిన దాడుల గురించి హరీష్ ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై జరిగిన దాడిని ప్రపంచం ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ అమానుషమైన హింసాకాండలో 269 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 122 మంది గాయపడినట్లు తెలిపారు. 'చీకట్లో అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ.. అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాక్ కపటత్వానికి నిదర్శనం' అని విమర్శించారు. తన సొంత ప్రజల పైనే బాంబులు వేస్తూ, జాతి నిర్మూలనకు పాల్పడే దేశం ఇలాంటి దురాక్రమణ చర్యలకు పాల్పడటంలో పెద్ద ఆశ్చర్యం కలిగించే విషయం కాదన్నారు.

-----------

## ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

### భారీగా పెరిగిన సైనిక వ్యయం -సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా

**వాషింగ్టన్,మే 21 (ప్రజావినికిడి):** :ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది. ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్



తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ ÷ఫైటర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ ÷ఫైటర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. శత్రువుల దాడిలో ఏడు కెసి-135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు, ఒక ఇ-3 సెంట్రీ అవాక్స్ (ఎడబ్ల్యుఎసిఎస్ ), నిఘా విమానం, రెండు ప్రత్యేక ఆపరేషన్ల విమానాలు, ఒక హెచ్‌హెచ్-60డబ్ల్యు రెస్క్యూ హెలికాప్టర్ దెబ్బతిన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. యుఎస్ కాంగ్రెస్, కమిటీలకు విధానపరమైన, చట్టపరమైన విశ్లేషణను అందించే సిఆర్ ఎస్, రక్షణ శాఖ, యుఎస్ సెంట్రల్ కమాండ్ వార్తా నివేదికలు, ప్రకటనలను పరిశీలించడం ద్వారా ఈ నష్టాలను అంచనా వేసింది. అమెరికా రక్షణ శాఖ ఇప్పటివరకు అధికారికంగా నష్టాల పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, దెబ్బతిన్న యుద్ధ పరికరాల మరమ్మతులు, పునరుద్ధరణ ఖర్చులు ఊహించిన దానికంటే విపరీతంగా పెరిగాయని పెంటగాన్ తాత్కాలిక కాంప్ట్రోలర్ జూల్స్ డబ్ల్యు హర్స్ట్ ఎఎ ప్రతినిధుల సభలో అంగీకరించిన సంగతి తెలిసిందే.

--------

## ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై ఏపీలో కేసు నమోదు





**మే 21(ప్రజావినికిడి):** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌పై కేసు నమోదైంది. ఓ టెలివిజన్ ఛానల్ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కాకినాడ జిల్లా ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆయనపై, సంబంధిత టీవీ ఛానెల్‌పై కేసు నమోదు చేశారు. జనసేన కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, ఇటీవల జరిగిన ఓ టీవీ డిబేట్‌లో నాగేశ్వర్ మాట్లాడుతూ.. గతంలో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ ఢిల్లీలో అమిత్ షాను కలిసి వైఎస్ జగన్‌ను అరెస్టు చేయాలని కోరారని పేర్కొన్నారు. దీనికి అమిత్ షా స్పందిస్తూ, "రాజకీయాల్లో ఇన్‌స్టంట్ ఫ్రెండ్, లాంగ్ టర్మ్ ఫ్రెండ్ ఉంటారు. చంద్రబాబు ఇన్‌స్టంట్ ఫ్రెండ్ (తాత్కాలిక స్నేహితుడు), జగన్ లాంగ్ టర్మ్ ఫ్రెండ్ (చిరకాల మిత్రుడు). మనకు 25 మంది ఎంపీలతో జగన్ సహకరిస్తున్నారు కదా, మీరు కూడా వైఖరి మార్చుకోండి" అని వారికి సలహా ఇచ్చినట్లు నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. అమిత్ షా అనని మాటలను అన్నట్లుగా ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా నాగేశ్వర్ వ్యాఖ్యలు ఉన్నాయని జనసేన కార్యకర్తలు తమ ఫిర్యాదులో ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపడంతో, ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై, ఆ కార్యక్రమాన్ని ప్రసారం చేసిన టీవీ ఛానెల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## తిరుమలలో పెరిగిన రద్దీ

### వేసవి సెలవులతో భక్తుల రాక

### దర్శనానికి 24గంటలకు పైగా సమయం



**తిరుమల,మే 21 ((ప్రజావినికిడి):** వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో రద్దీ పెరుగుతోంది. శ్రీవారి దర్శనానికి కనీసం 24 గంటలపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనానికి గురువారం కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. దీంతో భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్2, నారాయణగిరి షెడ్స్ నిండిపోయి రింగ్ రోడ్డులోని పాచికాల్వ గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లో సుమారు నాలుగు కిలోమీటర్లు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 24 గంటలపైగా సమయం పడుతోందని తితిదే ప్రకటించింది. రద్దీ నేపథ్యంలో సంయమనంతో శ్రీవారిని దర్శించుకోవాలని తితిదే భక్తులకు సూచిస్తోంది. మరోవైపు తితిదే ఆధ్వర్యంలో ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, అన్నప్రసాద కేంద్రాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, ఆలయ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేసి, అధికారులు అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్యూలైన్‌లో భక్తులకు తాగునీరు, పాలు, అన్న ప్రసాదాలు శ్రీవారి సేవకుల ద్వారా అందిస్తున్నారు. తితిదే యంత్రాంగం సమన్వయంతో భక్తులకు దర్శనం కల్పించేందుకు 24 గంటలూ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీసులు, తితిదే విజిలెన్స్ అధికారులు రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి రద్దీని నియంత్రిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో అధికారులు భక్తులను క్యూలైన్లలోకి అనుమతించడం లేదు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మెగాస్టార్ హీరోగా 158వ చిత్రం

## క్లాప్ కొట్టిన తమ్ముడు పవన్ కళ్యాణ్






మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం గురువారం మొదలైంది. కె.ఎస్.రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. నారాయణ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్లాప్ కొట్టారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు చిరంజీవి, తన సోదరుడు పవన్‌కల్యాణ్ ఒకే కారులో వచ్చారు. తదుపరి నాగబాబు జాయిన్ అయ్యారు. ముగ్గురు కలిసి ఒకే సోఫాలో కూర్చుని చక్కగా ముచ్చటించుకున్నారు. చిరంజీవి పక్కన ఉన్నంత సేపు పవన్ ఎంతో వినయంగా ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి అభిమానులు సంబరపడిపోయారు. చాలాకాలం తర్వాత ముగ్గురు సోదరులను ఒకే వేదికపై చూడటం కనుల విందుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ ఫొటోలను చిత్రించిన పట్టు శాలువాతో చిరంజీవిని సన్మానించింది చిత్ర బృందం. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. పవన్‌కల్యాణ్‌కి భక్తుడైన బండ్ల గణెళిశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లను చూడగానే పవన్ దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి మాట్లాడుతూ లోపలికి తీసుకెళ్లారు. ఆ కాసేపు బండ్ల మొహం హై వోల్టేజ్ బల్బ్‌లా వెలిగిపోయింది. ఎప్పటిలాగే వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడారు బండ్ల గణెళిశ్. చిరంజీవి సైతం బండ్లను హత్తుకున్నారు. అభిమానులు మాత్రం 'బండ్లన్నకు ఇవాళ పండగే.. ఆయన అభిమానించే హీరోలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ రోజు ఆయనకు నిద్ర పట్టదేమో' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనశ్వర రాజన్ కూడా హాజరయ్యారు. ఈ చిత్రంలో ఆమె చిరుకు కుమార్తెగా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది.




## డ్రాగన్‌కు 64 మిలియన్ల వ్యూస్

పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు' అంటూ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'డ్రాగన్' తారక్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి అప్‌డేట్‌గా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇప్పుడు రికార్డును కూడా నమోదు చేసింది. 24 గంటల్లో 'డ్రాగన్' గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు టీమ్ తెలిపింది. ఇప్పటివరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని రికార్డులు రావడం ఖాయమంటూ ఫ్యాన్స్ భావిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. 'కె.జి.ఎఫ్' చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్' తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది.

-------



## అభిమానికి క్షమాపణ చెప్పిన వరుణ్ ధావన్.. నెట్టింట ప్రశంసల వర్షం

బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్ తన అభిమాని పట్ల చూపిన చొరవ, చెప్పిన క్షమాపణ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లక్నోలో జరిగిన ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనను కలవడానికి గంటల తరబడి ఎదురుచూసిన ఓ అభిమానిని కలవలేకపోయినందుకు ఆయన బహిరంగంగా విచారం వ్యక్తం చేశారు. హీరో స్పందించిన తీరుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.వరుణ్ ధావన్, ఆయన తండ్రి డేవిడ్ ధావన్ కాంబినేషన్‌లో వస్తున్న 'హై జవాని తో ఇష్క్ హోనా హై' సినిమా ప్రమోషన్ల కోసం చిత్రబృందం ఇటీవల లక్నోలో పర్యటించింది. ఈ కార్యక్రమంలో వరుణ్‌తో పాటు నటి మృణాల్ ఠాకూర్ కూడా పాల్గొన్నారు. తమ అభిమాన హీరోను చూసేందుకు ఫ్యాన్స్ భారీగా తరలివచ్చారు. అయితే, ఓ మహిళా అభిమాని.. తాము 5 గంటల పాటు ఎదురుచూస్తే, వరుణ్ కేవలం 5 నిమిషాల్లోనే వెళ్లిపోయారంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేసి తన నిరాశను వ్యక్తం చేసింది.ఈ పోస్ట్ వైరల్ అవ్వడంతో వరుణ్ ధావన్ వెంటనే స్పందించారు. అదే పోస్ట్‌కు బదులిస్తూ.. "క్షమించండి, నేను మీకు ఆటోగ్రాఫ్ ఇవ్వలేకపోయాను. పోలీసులు మమ్మల్ని కాస్త ముందుగానే అక్కడినుంచి పంపించేశారు" అని వివరణ ఇచ్చారు. దీంతో పాటు, ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో మరో వీడియో పోస్ట్ చేసి లక్నో అభిమానులందరికీ క్షమాపణలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఏర్పాట్లతో పెద్ద వేదికపై కార్యక్రమం నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. స్టార్ హీరో అయి ఉండి కూడా ఒక సాధారణ అభిమాని పోస్ట్‌కు స్పందించి, క్షమాపణ చెప్పడం పట్ల నెటిజన్లు వరుణ్‌ను అభినందిస్తున్నారు. ఈ చిత్రంలో పూజా హెగ్డే మరో కథానాయికగా నటిస్తోంది.

## చిరుకు కూతురుగా అనస్వర

చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికివరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది.ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

------------------




## బాబీ డియోల్ బందర్ మూవీ




బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ . 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'దిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు



----



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613